# వెలుగుపూలు

సి.బి.ఆర్

కథ రాయాలని నాలుగు దస్తాల కాగితాలు, దజను కలాలు ముందేసుకు కూర్చున్నాను. మామూలు ఆషామాషీగా రాసిపడేసే కథ కాదు. కథలపోటీకి రాయాల్సిన కథ. కథకంటే కథనం గొప్పగా వుండాలి. శిల్పం కుదరాలి. భావం వుండాలి. పోటీ అనగానే చేయి తిరిగిన రచయితల కథలు వస్తాయి, కొత్తగా కలం పట్టిన వారి కథలొస్తాయి, మొదటిసారిగా రాసేవాళ్ళ కథలు వస్తాయి.

వెనకటికెవడో ఒకాయన చెప్పినట్లు గుర్తు. కథరాయాలంటే కాగితాలొక్కటే కాదు. పెద్ద మందు బాటిల్, నాలుగు సిగరెట్ ప్యాకెట్‌లు వుంటే ఆలోచనలు తన్నుకుంటూ వస్తాయి అని.

ఏమిటో నాకు మందు, సిగరెట్ అలవాటయిచావలేదు. అలాంటప్పుడు వాటిని ముందు పెట్టుకున్నా ప్రయోజనం ఏంవుంటుంది.

నా మిత్రుడొకడు చెప్పాడు. అసలు కథరాయాలంటే సమాజాన్ని చదవాలి. సమాజంలోని సంఘటనలకి జ్వలించి, చలించాలని. నిత్యం ఎన్నో అన్యాయాలు జరుగుతున్నా చూసి చూడనట్లు పోతారే తప్ప అన్యాయం చేసిన వాళ్ళని ఎవరూ నిలదీసి అడగరు. కనీసం చూసినదాన్ని చెప్పే ధైర్యం కూడా వుండదు. అయినా పోయి, పోయి మెడకు ఉచ్చు ఎవడు బిగించుకుంటాడు.

అయినా వందలమందికి పట్టనిది నాకొక్కడికే ఎందుకు? వాడేమో ప్రతి ఒక్కడూ ఇలా ఆలోచించబట్టే దేశం ఇలా తగలడింది అంటాడు.

ఈమధ్య కొన్ని సినిమాలు నీతిని బోధించేవి వస్తున్నాయి. చాలా సంతోషం. అందరూ తెలుసుకోవాలి. ఎందుకంటే విలువలు దిగజారి వలువలు ఊడదీస్తున్న చిత్ర పరిశ్రమలో అప్పుడప్పుడైనా ఒక మంచి సినిమా రావటం అభినందించదగ్గదే!

కాని ఆ సినిమా తీసిన నిర్మాతలుకాని, దర్శకులు కాని, అందులో నటించిన నటవర్గం, తెర వెనుకవున్న సాంకేతిక నిపుణులు ఆ సినిమాలో చెప్పింది నిజ జీవితంలో ఏ ఒక్కడైనా ఆలోచిస్తున్నారా! నీతులు చెప్పేవాళ్ళు ముందుగా ఆచరించి చూపాలి గదా!

ఆమధ్య ఒక సినిమాలో కథానాయకుడు తను సంపాదించే సంపాదనలో సగం సమాజంలో పేద వారికి పంచి, వారి బాగోగులు చూస్తుంటాడు. ఆపదలో వున్న వారిని ఆదుకుంటాడు. చాలా మంచి వాడిగా పేరు తెచ్చుకుంటాడు. అదే హీరో నిజజీవితంలో తను సంపాదించే కోట్లలో సగం ఇవ్వనవసరం లేదు.పదిశాతం పేదలకు సాయమందించినా కొంత వరకైనా పేదరికం లేకుండా చేయవచ్చు.

కాని ఒకవిధంగా చెప్పాలంటే పిల్లికి బిక్షం కూడా పెట్టడానికి ఆలోచిస్తారు. ఇలాంటి వాళ్ళని చూసి ఎదుటివాళ్ళకి చెప్పేటందుకే నీతులు వున్నాయని సామెతవచ్చి వుంటుంది.

ఇంకో సినిమాలో కథానాయకుడు తెగ సాయం చేస్తుంటాడు. అలా సాయపడినవారు ఎవరైనా కృతజ్ఞతలు చెప్పబోతే నాకు కావాల్సింది కృతజ్ఞతలు కాదు మీరు మరో ముగ్గురికి సాయం చేస్తే వారు మరో ముగ్గురికి సాయం చేయమని చెప్పడం అంటాడు. ఇవి సినిమాలో నీతిని బోధించేపాత్రలు.

కాని ధరలు ఆకాశంలో షికార్లు చేసే ఈ సమాజంలో సంపాయించే జీతం అద్దెకి, నిత్యావసరాలకి చాలక సతమతమయ్యేద్యోగి తాను తెచ్చే కొద్దిపాటి జీతంలో సగం కాదుకదా ఒక శాతం కూడా సాయం చెయ్యలేడు.

ఇక రోజు కూలీల కుటుంబాల విషయానికొస్తే ఇంటిల్లిపాదీ కూలికెళ్ళినా ఒక పూట తిని మరోపూట పస్తులుండాల్సిన పరిస్థితి. మరి 50 శాతం సాయం ఎలా చేస్తారు.

లంచగొండ్లు, అవినీతి అధికారులు, బాగా బలిసిన ధనవంతులుకి సాధ్యపడుతుందికాని అలా సాయపడే గుణమే వుంటే ప్రజల్ని ఎందుకు పీడిం

చుకు తింటారు? అనేదే నా ఆలోచన.

"ఏమండీ ఇదిగో కాఫీ! ఉదయం అనగా పేపర్లు ముందేసుకు కూర్చున్నారు. పోటీకి కథ రాయాలని. ఇప్పటికి 6 కప్పుల కాఫీ తాగారుకాని కాగితంపై ఆరు అక్షరాలు రాయలేకపోయారు! ఇలా అయితేమీరు కథ పూర్తిచేసేసరికి గడువు కూడా అయిపోతుంది'' అంది నా శ్రీమతి శశిరేఖ.

"చూడుకథ రాయడమంటే కాకరకాయ కూర చేయడంకాదు. మస్తిష్కాన్ని మధిస్తేకాని కొత్త కొత్త ఆలోచనలు రావు. అవి వస్తేకాని పాత్రల నడక అర్థం కాదు. అపుడే కథ రాయగలం. అందుకే నేను మస్తిష్కాన్ని గిలకొడుతున్నాను''

"సింగినాథం, జీలకర్ర, అమెరికా ఊరగాయ అనే సామెతలా వుంది మీ వ్యవహారం. అదేమన్నా క్షీరసాగర మధనం అనుకున్నారా! తలకాయ పెద్దదే కాని దాంట్లో గుజ్జు కాస్తే పెట్టాడు. అయినా కథలు రాయటమంటే మూడుపూటలా పీకలదాకా తినడం కాదు. సరే మీరు కథ రాస్తే నాకేమిటి? రాయకపోతే నాకేమిటిగాని ఊరు నుండి అత్తయ్యగార్ని, మావయ్యగార్ని తీసుకురమ్మని చెప్పాను. ఎపుడెళుతున్నారు''

# రెక్కలు

**లో**తుల్లోకి
వెళితేనే
లోతుపాతులు
తెలిసేది
దోసెడుపడితే
దోసెడే!
నాట్లు
వేయకుండానే
పంట
కోతకు రాదు!
పని తర్వాతే
ఫలితం!
పేరుకోసం
పరుగెత్తడం
నీడల
వెంటపడడమే
పొదుగు కోస్తే
పాలురావు!

ఎవరి
రక్షణవలయం
వారి
అనుభవమే
నీకాయానికి కాపలా
నువ్వే!
ఎన్ని సాధాల్సినా
స్వప్నంలో
సునాయాసంగా
కట్టొచ్చు
జీవితం
కలకాదు
ఏ ఇద్దరి
జీవితాలు
ఒకేలా
ఉండవు
ఎవడి వల
వాడిదే!

వంగర పరమేశ్వరరావు

"వున్నట్లుండి వాళ్ళమీద అంత ప్రేమ పుట్టిందేమిటి నీకు!" అన్నాడు.

"అత్త, మావ అంటే ఎవరనుకున్నారు? వాళ్ళు నాకన్న తల్లిదండ్రులతో సమానం. ఈ వయసులో వాళ్ళని మనంకాకపోతే ఎవరు చూస్తారు. అదీగాక ఇంట్లో పెద్ద దిక్కుగా కూడా వుంటారు. ఉగాది పండుగ కూడా వస్తుంది. పండక్కి మీ చెల్లెలు, బావగారు, పిల్లతో వస్తున్నామని లెటరు కూడా రాసారు"

"నాకు తెలీకుండా నీకెపుడు రాసారు. ఉదయం నుండి ఆఫీసులోనే పడివుంటున్నాగా. నాకొక ఫోన్‌చేసి తగలడొచ్చుగా. ఉత్తరాల కార్యక్రమం ఎందుకు?" అన్నాడు.

"ఫోన్ చేద్దామని అనుకున్నారట. కాని 'సెల్'లో బ్యాలెన్స్ లేదుట. అక్కడికేదో ఆఫీసులో మీరొక్కరే

# శ్రమైకసాధన

విజయాన్ని సాధించాలంటే
హిమశిఖరాలను అధిరోహించనవసరంలేదు
జనచైతన్యంలో వెలుగులు పంచటానికి
దివిటీలు అవసరంలేదు
నీ శక్తిసామర్థ్యాలను ఫణంగా పెట్టి
ఆత్మస్థైర్యంతో వేసే ప్రతి అడుగు
విజయ సోపానాలపై బావుటా ఎగరేస్తావు
అణిగిపోతున్న న్యాయాన్ని నిద్రలేపి
సమిసిపోతున్న మానవత్వాన్ని పహారా కాస్తూ
క్షణంక్షణం భయం గుప్పిట్లో
కొట్టుమిట్టాడుతున్న సామాజిక విలువలు
రాక్షస కబంధహస్తాలలో నలిగిపోతున్న
సుకుమార లావణ్యా మాలతీలు
మద్యం సాలిగూటిలో చిక్కుకొన్న
శిధిలమైపోతున్న దుర్భరజీవితాలు
కొనలేక, అమ్మలేక దళారీల మధ్య
నలిగిపోతున్న హర్షం తెలియని కర్షకుడు
నిత్యం ఉచ్చుతాళ్ళ ఉరులకు
బలైపోతున్న చీకటి బ్రతుకులను
ఒకే రహదారిపై నడిపించి ప్రజాబాసటగా
నిలిచి ఉన్నావంటే అదే నీవు సాధించాలనుకొన్న
నిజమైన విజయం
దుర్మార్గపు చీడల్ని వదిలిస్తే
ప్రగతి తరువు పచ్చని చిగుళ్ళు వేస్తుంది.
రాజకీయపు నీడలో పారుతున్న రక్తాన్ని
కడిగేయటానికి కుండపోత వర్షం చాలదు
నీ ఒక కన్నీటి బొట్టు చాలు
ఉగ్రవాదాన్ని తరిమికొట్టడానికి
తుపాకీ తూటాలు కాదు
గుండెల్ని పగలకొట్టే మానశిఖోజ్వాల
మానవ సంబంధాల మధురిమలు కావాలి
నీ చుట్టూ ఉన్న సమాజాన్ని
సంఘటిత శక్తితో నియంత్రించు
పోరుతో కాదు గెలుపు
ఓర్పుతో ఓటమినైనా చవిచూడు
అందుకో విజయపతాకం
నీవు నడిచే దారంటా రాళ్ళు, ముళ్ళున్నాయని
వెనుతిరగద్దు. శ్రమశక్తితో శుభ్రంచేస్తే
ఉద్యానవనంలో రంగు రంగుల పూలు
పూయిస్తావు
విజయానికి కావలసింది శ్రమైకసాధన

**తాటికోల పద్మావతి**

## కవితాయానం

ఎంతకూ పూర్తికాదేం!
ఎంత వ్రాసినా ఇంకేదో మిగులుతుందేం!
ఎన్నో రాత్రులు కూర్చున్నాను
నా అంతరంగాన్ని మధిస్తూ
ఆలోచనలకు అక్షరరూపమిస్తూ
మనస్ఫూర్తిగా వ్రాస్తూనే వున్నాను
దగ్గరి విషయాల నుండి
సుదూర విషయాల వరకు
నా చూపును విస్తరిస్తూ
వాస్తవాల్ని అన్వేషిస్తూ
సత్యాన్ని ఆవిష్కరిస్తూనే వున్నాను

వ్రాయడం అయిపోయినట్లే అనిపిస్తోంది
కాని ఎందుకో అయిపోవడంలేదు
వ్రాస్తున్నకొద్దీ ముందుకు కొనసాగుతూనే వుంది
నన్ను తనవైపు లాక్కుంటూనే వుంది
ఎన్నో కవితలను అవలీలగా వ్రాసిన నేను
ఎందుకో ఈ కవితను మాత్రం
ఎంతకూ పూర్తిచేయలేకపోతున్నాను
తోడినకొద్దీ అనుభవాలు ఊరుతూనే వున్నాయి
నిత్యం అక్షరరూపం దాలుస్తూనే వున్నాయి

అలుపులేకుండా ఆగకుండా వ్రాస్తూ ఉండగా
ఇప్పుడు నాకోనగ్నసత్యం అవగతమైంది
కవితను వ్రాయడం ఆపేసి
అయిపోయిందని అనుకుంటాంగానీ
వ్రాస్తూ పోతుంటే
కవితాయానం కొనసాగుతూనే వుంటుంది
అనంత సృష్టిలో
మనిషిని కవిగా మలుస్తూనే వుంటుంది

**ద్యావరి నరేందర్ రెడ్డి**

పనిచేసి చస్తున్నట్లు వెధవ బిల్డప్‌లిస్తారే. నేను ఆఫీసులోనే చేసి చస్తున్నాగా!'' అంది.

''అవుననుకో! నువ్వయితే ఆఫీసులో కొలీగ్స్‌తో కబుర్లు చెప్పుకుంటూ ఎంజాయ్ చేస్తావు. మీ బాస్ మిమ్మల్ని ఏమీ అనరు. అదే మా 'బాస్' అయితే చండ శాసనముండా వాడు. మమ్మల్ని కాల్చుకు తింటాడు. ఒక్కక్షణం ఖాళీగా వుండనివ్వడు'' అన్నాడు.

''అయ్యో! మీరు ఆఫీసులో ఎంతలా పాటుపడుతుంటారో శేఖర్ అన్నయ్య చెపుతుంటాడు. మీ బాస్ మిమ్మల్ని పొగడ్తలతో ముంచేస్తాడంటగా''

''ఏమిటి! ఆ శేఖర్‌గాడు ఆ విషయం కూడా చెప్పాడా! ఆఫీసు విషయాలు ఇంట్లో చెప్పనని టీలు, సిగరెట్లు అడుక్కుంటాడు వెధవ. ఈసారి అడగనీ చెపుతా వాడిపని'' అన్నాడు కోపంగా.

''అబ్బ! ఆ విషయం తర్వాత మీరు ఈ రాత్రి ఊరెళ్ళి తెల్లారేసరికి మీ అమ్మ, నాన్నలని తీసుకురండి. బయల్దేరండి'' అంది.

''ఇపుడే వెళ్తాను. కాస్త కథరాసిపెడుదు. రేపు పోస్ట్ చేయాలి''

''ఏడిసినట్లుంది. కథలు రాయడంవస్తే మిమ్మల్ని ఎందుకు పెళ్ళి చేసుకుంటాను. ఎంచక్కా ఏ టి.వి. రచయితనో చేసుకునేదాన్ని'' అంది.

''పోనీలే! వాడు బతికిపోయాడు'' అన్నాడు డ్రెస్ మార్చుకుంటూ.

''మీకు అన్నీ చమత్కారాలే!'' అంది వంటగదిలోకి వెళ్తూ.

''ఇదిగో మళ్ళీ కాఫీ, టిఫిన్‌లలాంటి ప్రోగ్రాం పెట్టకు. బస్‌టైం అవుతుంది. వెళ్ళొస్తాను'' అని వెళ్ళాడు.

❖ ❖ ❖

ఉదయం 6 గంటలకి లేచి కిచెన్‌లో అంట్లు కడుగుతుంటే పక్కింటి తాయారుగారు వచ్చి...

''అమ్మాయ్! ఒక గిన్నెడు పంచదార వుంటే ఇస్తావు. మీ బాబాయ్‌గారు బజారునుండి తీసుకురాగానే ఇచ్చేస్తాను'' అన్నారు.

''దానికేంభాగ్యం. పదినిమిషాలుండండి. ఈ నాలుగు గిన్నెలు కడిగేసి ఇస్తాను''

''చూడమ్మాయ్! నేనన్నానని కాదు కాని ఒకపక్క ఉద్యోగం, మరోపక్క ఇంటి పనులు పాపం తెల్లారగట్ల లేచిన దగ్గరనుండి రాత్రి పడుకోబోయేదాకా ఊపిరాడదుగదా! ఇది చాలదన్నట్లు మీ అత్త, మావలని

తీసుకురమ్మని అబ్బాయిని ఊరు పంపావుట. ఆ ముసలాళ్ళకి చాకిరి చెయ్యాలి గదా!'' అంది.

''నేనేం అంత తెలివి తక్కువదాన్ని కాదులెండి? పండగవస్తుంది. పండక్కి మావారి చెల్లెలు, బావగారు పిల్లతోపాటు వస్తున్నామని లెటరు రాసారు. వీళ్ళందరికి వండి వార్చలేక నేను చావాలి. అందుకే మా అత్త, మావలని తీసుకురమ్మని చెప్పాను. అపుడు ఇంట్లో పనులు మా అత్తగారు, బయటపనులు మా మావగారు చూసుకుంటారు. ఎలావుంది నా ఆలోచన'' అంది.

''అద్భుతం... మొత్తానికి గడుసుదానివే'' అంది.

''ఇదిగోండి! పంచదార'' అంది.

గిన్నె తీసుకుని

''వస్తానమ్మాయ్! నీ ఆలోచన అబ్బాయి కనిపెట్టకుండా జాగ్రత్తపడు'' అంది.

''అవన్నీ నే చూసుకుంటాగాని! మీరెళ్ళండి పిన్నిగారు. నాకు ఆఫీసుకి టైం అవుతుంది''

''అలాగే!'' అంటూ వెళ్ళిపోయింది.

'ఈవిడకి అన్ని ఆరాలు కావాలి. ఉదయం అయితే చాలు ఏదో ఒకటి అడిగి పట్టుకుపోతుంది. దానికి మళ్ళీ 'అప్పు' అని పేరుపెడుతుంది. ఇచ్చేదిలేదు చచ్చేది

# నేనేం చెప్పాలి!

పైపై ప్రేమా!
ఆకర్షణా!
అదా! ఇదా!
ఏదో తెలియని వయసు
ఏమేమో జరిగే మనసు
ఏ ఆలోచన వుంటుంది!
మత్తుమాయలో పడి
మార్కులు, రిమార్కులు
మనసున పట్టవి
ఎంతో తెలిసినట్టు
జీవితమంటే ఇదేనంటూ
ఊహించుకుంటారు
ఎండాకాలం, ఫ్రిజ్ వాటర్
అనుకుంటారు
మంచినికోరే వాళ్ళకు
మాయమాటలు చెప్పి
బ్రేకుల్లేని బండిలాగా
ఎక్కడెక్కడో షికార్లు
ఎన్నెన్నో పగటి కలలు కంటూ
నిజమనుకుంటారు
అసలు నిజం తెలిశాక
ఏమి లాభం!
చేతులు కాలాక
ఆకులు పట్టుకున్న వైనమే!
జీవితమంటే
టీవీ సీరియల్ కాదు!
సినిమా, షికార్లు అసలే కావు
నిజం తెలుసుకోండి, సంస్కారం
నేర్చుకోండి!
ఎదగడానికే చదువుకునే వయసు
నేనేం చెప్పాలి!
బీ సీరియస్

పెరుక రాజు

లేదు అనుకుంటూ వెళ్ళింది లోపలికి.

తొమ్మిది గంటలవుతుండగా బయట ఆటో ఆగిన శబ్దం వినపడి బయటకి వచ్చింది.

ఆటోలోనుండి దిగుతున్న అత్త, మావలని చూసి నవ్వుతూ ఎదురెళ్ళి చేతిలో సూట్‌కేస్ అందుకుని...

''ఎలావున్నారు?'' అంటూ పలకరించింది.

''కుశలప్రశ్నలు తర్వాత లోపలికి తీసికెళ్ళు!'' అన్నాడు.

''నాకు తెలుసుకాని ముందు మీరు లోపలికి వెళ్ళి 'రెడీ' అవండి! ఆఫీసుకు టైం అవుతుందిగదా!'' అంది.

రామారావు, జానకి నవ్వుతూ లోపలికి వచ్చారు.

''శశి! పిల్లలు కనపడటంలేదు. ఆడుకోవటాని కెళ్ళారా!'' అంది జానకి.

''స్కూలుకెళ్ళారత్తయ్యా! నాకు ఆఫీసుకి టైం

## నెలకో 'అమావాస్య'... తలకో 'సమస్య'

నెలకో 'అమావాస్య'... తలకో 'సమస్య' మనిషి జీవితంలో తప్పనిసరి.

ఈ సమస్యల అమావాస్యలను అధిగమించి ప్రకాశించిన ప్రయత్నశీలురే అభినవ పూర్ణచంద్రులు

అలనాటి ఆ 'రాతియుగం' మొదలు ఇప్పటి ఈ 'నానో'యుగం వరకు మనిషికి అడుగడుగునా ఎదురౌతూ వున్నాయి ఎన్నో సమస్యలు

''ఆడదానికి చదువెందుకు? చదివిస్తే పెళ్ళవ్వదు'' అన్నవి ఆనాటి సమస్యలు

చదువుకునే ఆడకూతురిపై ఆమ్లవర్షం, (యాసిడ్ దాడులు) హత్యలు నేటి సమస్యలు.

మిడ్డీలు, చడ్డీలు ఆడ మగ కలిసి కబడ్డీలు - కుర్రకారు ఒకచోట చేరితే మత్తు పానీయాల సేవనం హాలాహలం 'కోలా'హలం

ఫీజులు కట్టి చేతినిండా డబ్బులిచ్చి, సెల్‌ఫోన్లిచ్చి, పిల్లల్ని పట్టించుకోని పే'రెంట్లు'

అప్పుచేసి అబ్బాయిలకు పల్సర్లు, ఆ అప్పులు తీర్చలేక అమ్మానాన్నలకు అల్సర్లు

నేటి ఆడపిల్ల పెళ్ళి ఓ 'పే'రంటమే - ఎన్ఆర్ఐ అబ్బాయిగారు అడిగినవన్నీ ఔనంటమే

వెనుకటిలా ముందు మూడుతరాలు - వెనుక ఏడుతరాలు ఎవరూ చూడరు, హడావిడి 'పెట్టుడు లగ్నాలు', మూడురోజులకల్లా ఆ పెళ్ళిళ్ళు భగ్నాలు

రోజురోజుకీ పెరిగే జనాలు, వీరికెవరు పెడతారు కడుపునిండా భోజనాలు

ఫలసాయం లేని వ్యవసాయం, పంట పొలాలన్నీ హౌసింగ్ ప్లాట్లు, లే-అవుట్లు, బడా బడా ఫ్లాట్లు

వనాలు కూల్చి, కాల్చి కట్టే భవనాలు, సమయానికి రాని ఋతుపవనాలు, మాడి మసౌతున్న మన జీ'వనాలు'

నేడు మాతృభాషలో మాట్లాడటం మహానేరం. అలా చేస్తే గుడ్డలూడదీసి మరీ శిక్షిస్తారు

మనల్ని మనమే ఇలా చేసుకుంటుంటే మనల్నెవరు రక్షిస్తారు

ప్రభుత్వ ఆసుపత్రులంటే భయంవేసి, ప్రయి'వేటు' ఆస్పత్రులకెళ్ళి వేలు, లక్షలు తగలేసి నకిలీ మందులు కొనే 'పే'షెంట్లుగా మారిన రోగులు పరిశ్రమల పేరిట పాడయిపోయిన ఓ జోన్, మనిషి అజ్ఞానంతో, విజ్ఞానంతో పాడుచేస్తున్న ప్రతీ జోన్ అన్నీ సమస్యలే

సినీమాల రూపంలో శనీమాలు, బుల్లితెరనిండా బూతు ప్రసారాలు, చెవికి చిల్లులుపడేలా

28

అవుతుంది. వంటచేసి పెట్టాను. కాఫీ కాసి ఫ్లాస్క్‌లో పోసాను. ఉప్మాకాని, అట్లుకాని ఏదో ఒక టిఫిన్ చేసుకుని తినండి'' అంటూ రవ్వ, పిండి ఎక్కడున్నాయో చూపించింది.

''శశి, శశి'' అంటూ పిలుస్తున్నాడు మోహన్.

''అబ్బ ఏమిటండి ఆ అరుపులు'' అంటూ వచ్చింది.

''వాళ్ళు ఇపుడేగా వచ్చారు. ఈరోజు సెలవు పెట్టొచ్చుగా!'' అన్నాడు.

''ఎలా వీలవుతుందండి! ఆఫీసులో మూడు రోజులు ఆడిట్ వర్క్ వుంది. కుదరదు'' అంది.

''అలాంటపుడు వాళ్ళని ఎందుకు తీసుకురమ్మన్నావు!'' అన్నాడు.

''తీసుకురమ్మంటే వాళ్ళ ఎదురుగా కూర్చుని భజన చేయాలా! అయినా వాళ్ళకి అన్నీ అమర్చిపెట్టానుకదా! సాయంత్రానికి ఎలాగు వస్తాం. అంతగా ప్రేమ కారిపోతుంటే మీరు సెలవుపెట్టండి'' అంది.

''ఆఫీసులో అర్జెంట్ పనులు నీకే కాదు నాకూ వున్నాయి. మగాడ్ని ఇంట్లో వుండి నేనేం చేస్తాను''

''సాయంత్రం ఆఫీసు అవగానే క్లబ్‌లు, పబ్‌లు

## కిటికీ పక్క మల్లెచెట్టు

నక్షత్రాలు నవ్వినట్టు
వాన చినుకులు రాలినట్టు
మంచుముక్కలు రాశులుపోసినట్టు
కిటికీలోంచి చూస్తే
మా ఇంటి ముందు మల్లెచెట్టుకింద పగలే
వెన్నెల
దోసిటపడితే నా మనసంతా మల్లెపూలే
ఏమీ తోచకపోతే కిటికీపక్కన
అలా ఎంతసేపు కూర్చుంటానో నాకే తెలీదు
ఇంట్లోకి వచ్చినప్పుడు బయటకు వెళ్ళినప్పుడు
ఇంట్లో ఉన్నప్పుడు మల్లెచెట్టు చూడని
రోజుండదు
మల్లె చెట్టంటే వెన్నెల వెదజల్లిన ఆకాశమే
మొగ్గలు విచ్చుకొనే వేళ పురివిప్పి నెమలిలా
మల్లెచెట్టు వనదేవత అవుతుంది
ఆ దృశ్యం చూడ్డానికి రెండు కళ్ళు చాలవు
మల్లెచెట్టు సౌందర్య దేవత
శృంగార వాసన మోసుకొస్తు
నన్ను సమ్మోహితుణ్ణి చేస్తుంది
కమ్మని పరిమళాన్ని కురిపిస్తూ
నిలువెల్లా తడిపేస్తుంది
మల్లెచెట్టు ఓ దృశ్యమాలిక
చల్లని పిల్లగాలిని తీసుకొస్తూ
మనసుని చల్లబరుస్తుంది
మల్లెచెట్టు జారిపడేనక్షత్రాల కలయిక
వెచ్చని అనుభూతిని అందిస్తూ
నన్ను ఓ పికాసోని చేస్తుంది
మా ఇంటి ముందు రోడ్డు వెడల్పుచేయడంలో
మా మల్లెచెట్టు నిలువునా కుప్పకూలిపోయింది
ఇప్పుడు మా ఇంటి ముందు అంతా శూన్యమే
మల్లెచెట్టునైతే తీసుకుపోయారు గాని
నా గుండెలో దాచుకున్న బొండుమల్లెలు
నాతోనే ఉన్నై

చొక్కర తాతారావు

అంటూ తిరగకుండా నేరుగా ఇంటికి వచ్చేయండి! నేను వెళుతున్నాను'' అని వెళ్ళింది.

మోహన్ తల్లిదండ్రులకు చెప్పి ఆఫీసుకి వెళ్ళాడు.

సాయంత్రం నాలుగవుతుండగా ఇంటికి ఫోన్‌చేసి పిల్లల్ని తీసుకురమ్మని రామారావు గారికి స్కూలు అడ్రస్ చెప్పింది.

రామారావు గారు స్కూలుకెళ్ళి పిల్లలని ఇంటికి తీసుకువచ్చారు.

డుంబు, టింకు ఇంటికి రాగానే వాళ్ళు, చేతులు కడుక్కుని పుస్తకాలు ముందేసుకుని టీ.వీలో కార్టూన్ ఛానల్ పెట్టుకుని టి.వీ చూస్తూ కూర్చున్నారు. జానకి గారు పిల్లలకి నూడిల్స్ తెచ్చిపెట్టారు.

''ఒరేయ్ ఆ టి.వి చూస్తూ పుస్తకాలేం చదువుతారు. ఏదో ఒక పనిచేయండి'' అన్నారు నవ్వుతూ.

''ఇవన్నీ మాకు అలవాటే తాతయ్యా? హోంవర్క్ చేయకపోతే మేడం కొడతారు. మమ్మీ కూడా తిడుతుంది. అందుకే టీ.వీ చూస్తూ హోంవర్క్ రాసేస్తాం'' అన్నాడు డుంబు.

''తాతయ్యా! నీకు మంచి కథలు వచ్చుగదా? మాకుచెపుతావా!'' అన్నాడు టింకు.

''రాత్రికి పడుకునేటపుడు చెపుతాలే!'' అన్నారు.

ఆరుగంటవుతుండగా శశిరేఖ వచ్చింది.

శశిఫ్రెష్ అయి కిచెన్‌లోకి వెలుతుంటే...

''అమ్మా శశి! వంటయిపోయింది. వాడు వస్తే భోజనాలు చేయొచ్చు!'' అంది జానకి.

''నీకెందుకత్తయ్యా! శ్రమ. నేను చేసేదాన్ని కదా'' అంది లోలోపల సంతోషపడుతూ.

''మన పని మనం చేసుకోవటంలో శ్రమ ఏంవుంటుందమ్మా! పొద్దుననగా వెళ్ళి ఆఫీసులో కష్టపడేది నువ్వు'' అంది.

''నిజమేననుకోండి! ఇవన్నీ నాకు అలవాటే'' అంది.

''మేమున్న నాలుగురోజులన్నా కాస్త విశ్రాంతి తీసుకోమ్మా! తర్వాత ఎలాగు తప్పదుకదా''

''చాలా థ్యాంక్స్ అత్తయ్యా! ఆ మాట అన్నందుకు'' అంది.

''అదిగో అబ్బాయి కూడా వచ్చాడు. వాడికేం కావాలో చూడు'' అని వెళ్ళారు.

ఆ రాత్రి భోజనాలయ్యాక పిల్లలు తాతయ్య, బామ్మల దగ్గర పడుకుని కథ చెపుతుంటే వింటూ నిద్రపోయారు.

❖ ❖ ❖

## స్వగతం

ఎగిరొచ్చే ఎంగిలాకునైనా

ఎదకు హత్తుకుంటాను

పలుగుల్తో పొడుస్తున్నా

పారల్తో ఎత్తుతున్నా

గునపాల్తో గుచ్చుతున్నా

యంత్రాలతో చీల్చుతున్నా

డైనమెట్లతో పేల్చుతున్నా

ధరణీమాతను గాబట్టి

సహనశీలినంటారు గాబట్టి

సర్దుకుపోతున్నాను.

ఏదైనా 'అతి సర్వత్రా వర్జయేత్'

అని మరిస్తే ఎలా?

అవనినైనా నాకోపం అవధులు దాటితే

నాలో నేనే కృంగిపోతున్నాను

బాధతో గుండెలు బాదుకుంటున్నాను

అప్పుడే మీకు ఆ వైపరీత్యాలకి దెల్పి

ఆవేదన చెందుతున్నాను

నే వేదనతో కుమిలినా

ఆగ్రహంతో పగిలినా అది మీకే అనర్థం

అందుకే అమ్మనైన నన్ను అపురూపంగా

చూడండి

అమ్మడం మాని నమ్ముకొని కొల్వండి

దామరాజు విశాలాక్ష్మి

అత్తయ్యా, మావయ్య వచ్చాక శశికి హాయిగా వుంది పనిమనిషిని, పిల్లల్ని స్కూలుకి తీసుకెళ్ళి, తీసుకువచ్చే ఆటోవాణ్ణి మానిపించింది. జానకి, రామారావులకి పని భారం పెరిగింది. అయినా వాళ్ళు శశిని ఏమీ అనలేదు. శశి ప్రవర్తనకి నవ్వుకున్నారు. మోహన్ అంతా గమనిస్తున్నాడు. కాని మౌనంగా వుంటున్నాడు.

ఉగాది పదిరోజులుందనగా జానకి, రామారావుల కూతురు లక్ష్మి, అల్లుడు ప్రతాప్ పిల్లలు నాని, చిట్టి వచ్చారు.

ఇల్లంతా సందడిగా వుంది. పిల్లలు ఆటల్లోపడి పోయారు. పెద్దవాళ్ళు పనుల్లో వుండిపోయారు.

పండక్కి పిండివంటలకి కావాల్సిన సరుకులు చెప్పారు జానకిగారు. పిల్లలు వాళ్ళకి బొమ్మలు కావాలని చెప్పారు.

అవన్నీ లెఖ్ఖవేసుకుంటే మోహన్ గుండె బేజారయి పోయింది. అదీగాక జానకిగారు మోహన్‌ని పక్కకి పిలిచి... ''అబ్బాయ్! అమ్మాయి, అల్లుడు రాకరాక వచ్చారు. వాళ్ళకి, పిల్లలకి, మీరు బట్టలు తీసుకు రావాలి'' అన్నారు.

''అలాగే అమ్మా! తప్పకుండా నీకోరిక తీర్చే ప్రయత్నం చేస్తాను'' అన్నాడు భారంగా.

''అదేంట్రా! అలా అయిపోయావు'' అన్నారు.

''అమ్మా! మనది మధ్యతరగతి కుటుంబం. రెండు జీతాలు అన్నమాటే కాని అద్దె, కరెంట్, పిల్లల చదువులు, రోజురోజుకి పెరుగుతున్న ధరలతో కుటుంబం గడపటమే కష్టమైపోతుంది. ఇవి చాలవన్నట్లు ఈ పండుగలు ఇందాక చెప్పిన సరుకులు, పండగ సామాన్లకి నా గుండె జారిపోయింది. అది చాలదన్నట్లు నువ్వు కొత్తబట్టలు అంటున్నావు'' అన్నాడు.

''తప్పదు బాబూ! మనం భారతీయులం కనుక సాంప్రదాయాలు పాటించటం మన కనీసధర్మం. పండగలనేవి మన సంస్కృతిలో ఒక భాగం. గతంలో ఉమ్మడి కుటుంబవ్యవస్థ వుండేది. అది అనురాగాలకు, ఆప్యాయతలకి, కష్టసుఖాలకి ప్రతిరూపంగా వుండేది. పదిమందితో కళకళలాడుతూ అలరారేది.

కష్టమైనా, సుఖమైనా అదరూ పంచుకునే వారు ఇంటి యజమానితో సంప్రదింపులు జరిపేవారు. రాను రాను మనుషులలో స్వార్థం పెరిగి ఉమ్మడి కుటుంబాలు చిన్నాబిన్నమైపోయాయి. మొగుడు, పెళ్లాం, ఒకరో, ఇద్దరో పిల్లలు, చాలీచాలని జీతాలు, పెరుగుతున్న ధరలు. జీవితంలో లేచిందగ్గర్నుండి పరుగులు క్రమశిక్షణలేని పిల్లల పెంపకాలు.

జీవితాలు స్విచ్ వేస్తే తిరిగే యంత్రాలయ్యాయి. అభిమానాలు లేవు, ఆప్యాయతలు లేవు బంధాలకు డబ్బులు తూకం వేస్తున్నారు. డబ్బు గురించిన ఆలోచనలు తప్పబంధాలను గురించి ఎవరు ఆలోచించడంలేదు''

''నిజం చెప్పావమ్మా! తరతరానికి కొత్తకొత్త మార్పులొస్తున్నాయి. పుట్టిన పిల్లలని తీసుకెళ్ళి కాన్వెంట్ అనే బందుల దొడ్డికి పంపుతున్నాం. ఇంగ్లీషుపై మోజుతో, తెలుగు భాష అంతరించిపోతుంది. నేటి తల్లిదండ్రులలో విదేశీమోజు పెరిగిపోతుంది. దానికి మేము

25 ప్రక్కటనల హోరు
ఎస్ఎంఎస్‌ల జోరు, ఇదే నేడు చాలావరకు అన్ని
టీ.వి. 'ఛా'నెళ్ళ తీరు
సభ్యసవూజంలో వీధినపడి ముమ్మరంగా
విచ్చలవిడి శృంగారాలు జరిపే జరీమానాలు మన
సభ్యతకు జరిమానాలు...
ఈ వ్యవహారాలు ఎయిడ్స్ మహమ్మారికి తెరచిన
ద్వారాలు. వీటికి తోడు ఆడ-మగ కలిసిత్రాగే
విస్కీ బ్రాందీ సారాలు.
మొర పెట్టుకుంటే ప్రభుత్వ కార్యాలయంలో కాని
పనులు. ఎర పెట్టి కొంటేనే అవుతాయి ఆ పనులు
సా'ధన'మున పనులు సమకూరు 'ధర'లోన.
అన్నిచోట్ల ఇవన్నీ మామూలు 'విష'యాలే.
మనుషుల అనైతికతయే నేడు అన్ని సమస్యలకు
అసలైన కారణం. కనుక మనుషులందరూ
మంచిగా మారితే అదే అన్ని సమస్యలకు సత్వర
నివారణం. ఆనాడే ఈ నేల నాలుగు చెరగులా
చూడగలం నిత్యకల్యాణం - పచ్చతోరణం.

బి.యం.పి.సింగ్

మినహాయింపు కాదు.

పదినిమిషాలు పిల్లల దగ్గర కూర్చొని వాళ్ళ బాగో గులు విచారించే సమయం కూడా వుండటంలేదంటే, జీవితం ఎంత కృత్రిమంగా తయారయిందో తెలుస్తుంది. అంతా యాంత్రికం. చివరికి మానవజీవితం ఎలా తయారయిందంటే, ఏదో పెళ్ళి చేసుకున్నాం కాబట్టి సంసారం చేస్తున్నాం. కన్నాం కాబట్టి పిల్లల్ని పెంచుతున్నాం. అన్నట్లుగా అయింది. పిల్లలు కూడా ఒక దశకు చేరుకోగానే కన్న తల్లిదండ్రులను భారంగా భావించి వృద్ధుల శరణాలయాలకి పంపుతున్నారు.

ఎవరో కవిగారన్నట్లు 'అనుబంధం, ఆప్యాయత అంతా ఒక బూటకం, మనుషుల తృప్తికై ఆడుకునే నాటకం అని' అలా మారిపోయింది. కాలం మారిందంటారు కాని అది పొరపాటు కాలం మారలేదు. మనుషుల ప్రవర్తన మారింది'' అన్నాడు.

''అవున్రా అబ్బాయ్! జీవనగతులు మారటానికి, మనుషులలో స్వార్థం పెరగటానికి డబ్బుమీద ఏర్పర్చుకున్న వ్యామోహమే కారణం. ఈ డబ్బు అనే మహమ్మారికి మనిషి బానిసయ్యాడు. ఎంతలా అంటే తరతరాలని సోమరిపోతులుగా తయారుచేసేంతగా మారాడు. సాధారణంగా రాజకీయంలో వుండే 'అసంతృప్తి' అనే పదం మామూలు మనుషులలో ప్రవేశించింది.

కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా మనిషి బ్రతుకుతున్నాడు. ఈ క్రమంలో అనేక ఒత్తిడులకి లోనవుతున్నాడు. ఆరోగ్యం ఆపడుచేసుకుంటున్నాడు. ఒకప్పుడు సగటు మనిషి ఆయుర్దాయం 70, 80 ఏళ్ళు వుంటే, ఇప్పుడది 50, 60కి పడిపోయింది. ఎన్నడూ లేనంతగా వైద్య వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది.

ఏ ఆస్పత్రిలో చూసినా రోగులతో కిటకిటలాడుతున్నాయి. కొత్త కొత్త రోగాలు ప్రజల్ని పీల్చివేస్తున్నాయి. వైద్యశాస్త్రం వాటికి రకరకాల పేర్లు పెడుతున్నది. పరిస్థితి ఇలా వుంటే దేశం ఏమవుతుందోనని భయం వేస్తున్నది'' అన్నారు.

''ఈ సమస్యలకి విముక్తిలేదా!'' అన్నాడు.

''ప్రతి సమస్యకి పరిష్కారం తప్పకుండా వుంటుంది. కాని సమస్యలను కావాలని సృష్టించుకున్న మనుషులే వాటి పరిష్కారానికి మార్గం కనుగొనాలి. ఒకప్పుడు పచ్చడి చేసుకోవాలంటే రోలు, పచ్చడిబండ ఉపయోగించేవారు. బట్టలను బండపై వుతికేవారు. వాకిట్లో అందంగా కళ్ళాపుచల్లి ముగ్గులు పెట్టేవారు.

## లైలా ఓ లైలా!

కణ కణమండే ధాత్రిని
కపట నవ్వుల లైలా
కడుపులో కత్తులతో
కావిలించుకుంది
చిల్లులుపడ్డ ఆకాశం
నల్లమబ్బుల ముసుగేసి
అదేపనిగా ఏడుస్తూ
అవనినంతా తడిపేసింది
అన్నదాతకు అరటితోటకు
కుంగి కృశించిన
మామిడి రైతుకు
ఆరని మంట ఆస్తయ్యింది
రోజు కూలీకి
రిక్షావాడికి
చెత్తకుప్పలో బతుకెతికే
చిన్నవాడికి చింతయ్యింది
లోతట్టు లంకలో
వసించే గుడిసెకు
రోడ్డుపక్కన బికారికి
తడిసిన బ్రతుకు బరువయ్యింది
బీదా బిక్కిని
ముసలి ముతకను
ఆబగా ఆత్రంగా
లైలా లవ్వాడింది

బి.వి.శివప్రసాద్

వాటి స్థానంలో మిక్సీలు, వాషింగ్‌మెషిన్‌లు వంటి యంత్రాలు వచ్చాయి. ఆడవాళ్ళకి పనిలేకుండా పోయింది. ఫలితంగా రోగాలు ప్రవేశించాయి.

వెనక సంక్రాంతి వంటి పెద్ద పండుగలు వస్తున్నా యంటే వచ్చే, పోయే బంధువులతో కళకళలాడుతూ వుండేవి ఇళ్ళన్నీ. అంతేగాక పిండివంటలన్నీ ఇళ్ళలో చేసేవారు. ఇప్పుడు సందుకొక నాలుగు స్వీట్ షాపులు వచ్చాయి. ప్రతిదీ కొనుగోలు చేయటం అలవాటయి పోయింది. ఒకప్పుడు మంచినీరు కుండల్లో పోసుకుని తాగేవారు. ఇప్పుడు ఫ్రిజ్ వాటర్, మినరల్ వాటర్ అంటూ కొనుక్కుని తాగుతున్నాం''

''ఇది అభివృద్ధికి నిదర్శనమా! పతనానికా!'' అన్నాడు.

''అభివృద్ధి అని ఎవరూ అనరు. ముమ్మాటికి పత నమే. కాని ముళ్ళున్న దారిలో వెళితే గుచ్చుకుంటాయని తెలిసి అదే దారిలో వెళ్ళటం ఎంత మూర్ఖత్వమో... ఇదీ అంతే!''

''అన్నయ్యా! ఈ చర్చ తేలేది కాదుకాని భోజనానికి లేవండి!'' అంది లక్ష్మి.

''ఏంటి బావా? మౌనంగా వున్నావు'' అన్నాడు.

''ఏం లేదులే! మీ తల్లీ, కొడుకుల మధ్య నేను తల దూర్చితే 'తల' కట్ అవుతుందేమోనని శ్రోతగా మిగిలాను'' అన్నాడు.

''ఏమో అనుకున్నాను కాని నీలో మంచి భావుకుడు న్నాడు. సాహిత్యంమీద ప్రయోగాలు చేయక పోయావా!'' అన్నాడు నవ్వుతూ.

''మీరు చేస్తున్నారుగా చాలదూ. మళ్ళీ అన్నయ్య గారిని కూడా లాగడమెందుకు?'' అంది శశి.

''నన్ను చూస్తే నీకంతా పరిహాసమే! ఇవ్వాళ్టి ప్రముఖ రచయితలంతా ఒకప్పుడు నాలాంటి వాళ్ళేనన్నది మర్చిపోకు!'' అన్నాడు.

''తాతయ్యా! డాడీ మంచి కథలు రాస్తారు. పత్రిక లలో కూడా వస్తాయి. అవి చూస్తే మమ్మీకి జెలసి. అందుకే అలా అంటుంది'' అన్నాడు డుంబు.

''సరే సరే! ముందు భోజనాలకి పదండి!'' అన్నారు రామారావు గారు.

ఉగాది రోజు జానకి పిల్లలకి తలంట్లు పోసి కొత్త బట్టలు వేసింది. పిల్లలు పండగ సామానులు విడిగా పెట్టి ఇవి నాకు, ఇవి నీకు అని వంతులు వేసుకుంటు న్నారు.

''ఒరేయ్ వాటిని జాగ్రత్తగా సర్దండి. లేకపోతే పగిలి పోతాయి. అసలే గాజువి తెచ్చారు'' అంది శశి.

అందరూ ఎవరి పనుల్లో వారు హడావుడిగా వున్నారు.

''ఏవండి! సరుకులలో కందిపప్పు కనపడటంలేదు తెచ్చారా'' అంది.

''అబ్బా! నువ్వా పేరు గట్టిగా అనకే. నాకు గుండెల్లో దడగా వుంటుంది''

''ఏమిటో ఒకప్పుడు పండగంటే ముద్దపప్పు, నెయ్యి లేకుండా ముద్దదిగేది కాదు''

''అమ్మా! అది మీకాలం. ఇపుడు రోజులు మారి

## తక్షణమే అరికట్టాలి

సంప్రదాయం సరస్వం  
అనుకుంటే...  
'ఖప్ పంచాయత్'  
రాజశాసనం అని  
బుకాయిస్తే...  
గోత్రాల సూత్రాలను  
తమ చేతుల్లోకి తీసుకొని  
యువతను ఆటలాడిస్తుంటే...  
ఘోరనేరాలను, ఎన్నికైన  
ప్రజాప్రతినిదులు సమర్థిస్తుంటే...  
జీవితాలను బలిఇవ్వడం  
'గౌరవప్రదమని' ఎలుగెత్తిచాటుతుంటే  
ప్రభుత్వం ఈ తమాషాను  
వెంటనే కాలరాయాలి  
ఈ రక్త పాన్పులను  
తక్షణమే అరికట్టాలి

**యస్.యస్.రెడ్డి**

పోయాయి. ఏదో కాస్త నాలిక్కి రాసుకుని మురిసి పోవటమే! ఏం చేస్తాం. పరిస్థితులు అలా వున్నాయి''

''ఏం పరిస్థితులో ఏమో! ఏదైనా మా కాలమే నయం''

''అవును నాన్నగారు! తాతలు నేతులు తాగారని అనుకుని తృప్తిపడటం తప్ప మనం చేయగలిగినది ఏం వుంటుంది. పరిస్థితులతో 'రాజీ' పడటమే'' అన్నాడు.

''అంతేలే! పరిస్థితులు అలావున్నప్పుడు మనం చేయగలిగిందేం వుంటుంది!'' అన్నారు.

''సార్! కొరియర్'' అంటూ కేకేశాడు కొరియర్ అతను.

''ఒరేయ్ కొరియర్ వచ్చిందట చూడు'' అన్నారు.

మోహన్ వెళ్ళి సంతకం చేసి కవరు తీసుకుని చింపి చూసి ఆనందంతో 'కెవ్'మని అరిచాడు.

''ఏమయింది... ఏమయింది'' అంటూ వచ్చారు అందరూ.

ఆనందంలో రెండు నిమిషాలు మాట్లాడలేక పోయాడు.

చేతిలో కాగితం తీసి చూసింది శశి.

''మావయ్యగారు! మీ అబ్బాయి గారు వ్రాసిన కథకి ప్రథమ బహుమతి వచ్చింది'' అంది.

''ఆఁ... నిజమా!'' అన్నారు.

''అవును. ఇదిగోంది లెటరు. డి.డి'' అని చూపించింది.

తేరుకున్న మోహన్... ''చూసావా! శశి ఇప్పుడైనా ఒప్పుకుంటావా నాలో ఒక రచయిత వున్నాడని''

''నేను ఒప్పుకోకపోతే పత్రికల వాళ్ళు ఊరుకోరు కదా! ఏమైనా మీలాంటి భర్త దొరకడం నా అదృష్టం'' అంది.

''అది సరే! ఇపుడు నాకు గుర్తుకొచ్చింది. నేను కథ టైం అయిందని పోస్ట్ చేయలేదు కదా! మరి ఎవరు పంపారు!'' అన్నాడు.

''అదేంట్రా! పోటీకి కథ పంపకుండా బహుమతి ఎలా వస్తుంది!''

''అది కాదు మావయ్యగారు! ఆ కథ కొరియర్‌లో నేను పంపాను'' అంది.

''అదేంటి! నాకసలు కథలు రాయటమే రాద న్నావు!''

''అలా అంటేనే కదండి! మీలోని రచయిత బయటకి వచ్చేది. ఆరోజు మీరు రాసిన కథ నాకెంతగానో నచ్చింది. అందుకే పంపాను''

## అని

హరివిల్లులాంటి
బాల్యాన్ని
నిర్భయంగా అనుభవించండి
డేగకళ్ళతో పహరాకాస్తాను
పోటెత్తిన యవ్వన మకరందాన్ని
నిస్సంకోచంగా
ఆస్వాదించండి
మీ భద్రతకు భరోసా ఇస్తాను
నిశ్చింతగా నిద్రపొండి
కనురెప్పలు వాల్చకుండా
కాపలాకాస్తాను
నేను మీ నమ్మకాన్ని
నేను మీ ఆత్మగౌరవాన్ని
నేను మీ రక్షక కవచాన్ని
అయితే
మీరు ఒక్కమాట ఇవ్వాలి
'కన్నతల్లి పాలను
కలుషితం చేయము' - అని

## యస్.యస్.రెడ్డి

''ఏదైతేనేం! మన కుటుంబంలో ఒక రచయిత వున్నందుకు నాకు ఆనందంగా వుంది. ఇదిగోండి ఈ శుభసమయంలో అందరికీ స్వీటు. నోరు తీపి చేసుకోండి!'' అన్నారు జానకి.

''నిజంగా ఈ ఉగాది మన జీవితాలలో వెలుగు పూలు పూయించింది. ఈ వెలుగు పూలు ఇంకా అభివృద్ధి చెందాలి'' అన్నారు.

అందరూ ఆనందంగా తీపిలోని మాధుర్యాన్ని ఆస్వాదించారు. ■